# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

సోమవారం 20, నవంబర్ 2023 పేజీలు - 8


# భానుపురిలో చతుర్ముఖ పోటీ

- పలువురు బరిలో ఉన్నా బీసీవైపే ఓటర్ల చూపు
- అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొనే వ్యక్తికే బాసటగా ఉంటామంటున్న ప్రజలు
- వట్టెకు పట్టం కట్టడమే మిగిలిందా



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సుట్టు ముట్టు సూర్యాపేట డాక్టర్ నడుమ నల్లగొండ ఆవాల గోల్కొండ గోల్కొండ ఖిల్లా కింద నీ గోరి కడతాము కొడుకో నైజాం సర్కరోడా అంటూ నినదించిన పోరుగడ్డ సూర్యాపేట. ఇలాంటి గడ్డపై ప్రజాభిమానం పొంది సర్వదాస్తులు ప్రజల కోసం దార పోసిన వీరులకు ఈ ప్రాంతంలో కొదవ లేదు. ఇలాంటి చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో ఈనెల 30వ తారీఖున జరగనున్న శాసనసభ ఎన్నికల్లో విలక్షణమైన రాజకీయ పండితులను విస్మయం కల్పించే తీర్పునిచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అధికార పార్టీలోని నేతలు, వివక్ష పార్టీలోని నాయకులు ప్రజాప్రతినిధుల గత తప్పిదాలు వెరసి బహుజన బిడ్డగా చట్టసభలో ప్రతినిధిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్న వట్టె జానయ్య యాదవ్‌కు ఈ దఫా సూర్యాపేట ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారా అన్న మాటలు నిజం కాబోతున్నాయంటానికి ఇటీవల కాలంలో నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న పలు సమీకరణాలు అడ్డం పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అధికారంలోకి వచ్చిన నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారంలో ఆశించడం మేరకు ముందుకు సాగలేని పరిస్థితి ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మార్పు కోసం ప్రజలు, జాబు నిరుద్యోగులు, ఉపాధి కోసం కూలీలు ఇలా వివిధ వర్గాల ప్రజలు భారత్ అభ్యర్థిగా బరిలో ఉన్న గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, భాజపా అభ్యర్థిగా బరిలో ఉన్న సంకినేని వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న మాజీమంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డిలకు కాకుండా బిఎస్పి అభ్యర్థిగా బరిలో ఉన్న వట్టే జాన యాదవ్‌కు ఓటేసి గెలిపించేందుకు సిద్ధమవుతున్న పరిస్థితులు మెండుగా కనిపిస్తున్నాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచి పేద వర్గాలకు బాసటగా నిలిచిన పార్టీలను ఆదరించిన తరహాలోనే ఈ దఫా బిఎస్పి అభ్యర్థి జాన యాదవ్‌ను ఆదరించే అవకాశాలు ఉన్నాయి. అధికార పార్టీ ఎతుజిత్తులను అడ్డుకొని ఎన్నికల రంగంలో నిలిచిన బహుజన బిడ్డకు బాసటగా నిలుస్తామన్న మాటలు ఈనెల 30న జరిగే ఎన్నికలలో ఓటు వేయడం ద్వారా సూర్యాపేటలో మరొకమారు మార్పు కోసం జరిగిన తీర్పుగా భావించేందుకు అవకాశాలు ఉన్నాయి. ఈ కొరకు వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఎస్పి లో చేరుతున్న తీరు గమనిస్తే ప్రధాన పార్టీలకు ఓటింగ్‌లో తిప్పలు తప్పవేమో అన్న పరిస్థితులు ఉన్నాయి. మరో రెండు వారాలు ఆగితే కానీ వాస్తవ ఫలితం ఏంటో వెల్లడి అయ్యే అవకాశం ఉంది. మొత్తానికి ప్రధాన పార్టీలకు ప్రజల నుంచి ఆదరణ కరువై దురాశ నిస్రుల మధ్య కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులు. బహుజన బిడ్డకు అవకాశం ఇచ్చే పరిస్థితుల పై రాజకీయ వర్గాల్లో కూడా సాగుతున్న చర్చ నిజరూపం కాబోతుందా అన్న సంకేతానికి చేరికల పర్వం చూస్తే అవునేమో అనిపిస్తుంది. అదేవిధంగా మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఒంటెద్దు పోకడ పోతున్న సందర్భంగా ఆయన అణుచరులే తప్పుడు సమాచారం ఇస్తున్నప్పటికీ మంత్రి ఓటమికి చేరువలో ఉన్న రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈసారి బీసీలకు అవకాశం ఇవ్వాలనే ఆలోచనతో ఉన్న బీసీ ప్రజానికం. ఏదీ ఏమైనప్పటికీ ఈసారి మాత్రం కాంగ్రెస్, బిఎస్పీల మధ్యనే పోటీ ఉన్నట్లు తెలుస్తుంది.

# కోమటిరెడ్డి గెలుపుతోనే నల్గొండ అభివృద్ధి సాధ్యం

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సతీమణి సబిత వెంకట్‌రెడ్డి పట్టణంలోని 37వ వార్డులో కూతురు శ్రీనిధితో కలిసి విస్తృత ప్రచారం



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నల్గొండ నియోజక వర్గం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలుపుతోనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సతీమణి సబిత వెంకట్‌రెడ్డి అన్నారు. నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి సబితా వెంకట్‌రెడ్డి ఆదివారం కూతురు శ్రీనిధితో కలిసి నల్గొండ పట్టణంలోని 37వ వార్డులో గల రవీంద్ర నగర్, బీట్ మార్కెట్, కామేశ్వరరావు కాలనీ తదితర ప్రాంతాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్

మిగతా 2లో

# డప్పు కొట్టి ఎన్నికల ప్రచారంను నిర్వహించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : జోరుమీద ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ.రోజు రోజుకు మండల పరిదిలో వివిధ పార్టిల నుండి నాయకులు,కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు.హ్యాట్రిక్ దిశగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పయనిస్తున్నారని రాజకీయ పరిశీలకులు భావన.ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మరియు స్దానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో "పైళ్ళ ఫౌండేషన్" సహకారంతో నియోజక వర్గంలో తన సోంత నిధులతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండడంతో, ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీ వైపు ఆకర్షితులౌతున్నారు. ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి యర్రంబెల్లి, నమాత్‌పల్లి గ్రామాలలో ఇంటింటికి తిరిగి తాను చేసిన అబివృద్ధి సంక్షేమమును వివరించారు.

# గుట్ట మున్సిపల్ చైర్మన్ పార్టీ మారనుందా ?

వివరాలు 8లో

# మీ ఇంటి బిడ్డగా అడుగుతున్నా...ఒక్క ఛాన్స్ ఇవ్వండి

★ అందరం కలసి గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం..!

★ స్దానికుడిగా ఒక్క అవకాశం ఇవ్వడి...!

★ తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం...!

★ భువనగిరి నియోజక వర్గ ప్రజలలో మార్పు కన్పిస్తుంది...!

★ విస్తృత ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : అందరి వాడు పేదల పాలిట కల్పతరువు భువనగిరి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి స్దానికుడిగా ప్రజలలో మంచి పట్టున్న కాంగ్రెస్ నాయకుడు.మీ ఇంటివాడిగా మీలో ఒకడిగా అడుగుతున్న తనకు ఒక్కసారి ఎమ్మెల్యే అవకాశం కల్పించి చూడండి, నియోజకవర్గంను అందరం కలిసి అబివృద్ధి చేసుకుందాం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరి నియోజక వర్గంలోని 4 మండలాలలో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వంతో పోరాడిన నాయకుడిగా ప్రజలలో మంచి పేరుందని రాజకీయ నాయకులు విశ్లేషణ.అబివృద్ధి అంటే ఏమిటొ తనను ఎమ్మెల్యేగా గెలిపించండి చేసి చూపిస్తాను అని అన్నారు.గత 9 సంవత్సరాలలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే నేటి బీఆర్‌ఎస్ అభ్యర్ది పైళ్ల మాయమాటలతో భువనగిరి నియోజక వర్గ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి,అబివృద్ధి పేరుతో కోట్లు వెనుకేసుకుని, మరల 5 సంవత్సరాలకు వచ్చే ఎన్నికలలో ఓట్లను డబ్బులతో కోని రావడం అలవాటుగా మారినదని తెల్పారు. డబ్బులతో కోనే నాయకుడిని నమ్మి మోసపోకండి అని అన్నారు. రాజకీయం అంటే వ్యాపారం కాదని, రాజీకయం అంటే ప్రజాసేవ అని, తనలాంటి సేవాదృక్పధం కలిగిన తనను గెలిపించాలని,నియోజక వర్గ అబివృద్ధిరి చేయూత అందించాలని కోరారు.ఇటివల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీల మేనిఫేస్టోన్‌ను ఇంటింటికి తీసుకుపోయి వివిరించడం జరుగుతుందని తెల్పారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత తాను సోంతగా మేనిఫెస్టోను తయారు చేసి పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటానని తెల్పారు.కోట్ల రూపాయలుగానే గత ఎమ్మెల్యే పని చేసాడని,నియెజక వర్గంను అసలు పట్టించుకోలేదని అన్నారు.తనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్దిగా చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నియోజక వర్గ ప్రజలను కోరారు.

# బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి వారికి వివరించారు. మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మెజారిటీ విజయం సాధిస్తారని వాళ్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, మండల ప్రచార కార్యదర్శి కొలుకులపల్లి యాదయ్య, సీనియర్ నాయకులు మునగాల వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు యాకూబ్ అలీ, చెరుకు శ్రీరామ్ గౌడ్, నల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో ప్రచారంలో ముందున్న కాంగ్రెస్ పార్టీ




భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని 10,25,26 వార్డులలో భువనగిరి నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపాల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ మాటలాడుతు సోనియమ్మ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో దోరల రాజ్యాం నడుస్తుందని, పేదలను ఆదుకోలేక పోవడంతో పాటు, గతంలో దళితులకు, పేదలకు ఇచ్చిన భూములను తిరిగి గుంచుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి వారి భూములను వారికే ఇస్తామని, గతంలో భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అబివృద్ధి తప్ప నేడు బీఆర్ఎస్ పార్టీ కోట్లు కోల్లగొడుగుతుందని వాపోయారు. "ఆరు గ్యారంటి" పథకాలను అదికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని తెల్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్ ఈరపాక నరసింహ, అమానుతుల్లా, నాగరాజ్ తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే "ఆరు గ్యారంటి" పథకాలు అమలు

## – పడిగెల

భువనగిరి, మేజర్‌న్యూస్ ః ప్రజలలో మార్పు రావడంతోనే బీఆర్ఎస్ నాయకులలో అలజడి మొదలైనది. వారు చెప్పే మాయమాటలకు ఇంక తెలంగాణ ప్రజలు మోసపోరు అని, కాంగ్రేస్ పార్టీని ఆశీర్వదించడానికి ప్రజలంతా ఏకమౌతున్నారని భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 23వ వార్డులో వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆద్వర్యంలో ఇంటింటికి పథకాలను వివరించడం జరిగినది. ఈ సందర్బంగా రేణుక మాటలాడుతు భువనగిరి నియోజకవర్గ కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ 9 సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసినది ఏమి లేదని అన్నారు.



ఇచ్చిన హామీలను నేటికి అమలు చేయలేదని అన్నారు. ఈ ఒక్క సారి కాంగ్రేస్ పార్టీకి అవకాశం ఇస్తామని ప్రజలు అంటున్నారని తెల్పారు. ఈ కార్యక్రమములో తోట మహేందర్, నువ్వుల రాజు, గోనె నవీన్, కరకాల పోచయ్య, గోపె బాబు, కొండ మడుగు రాము తదితరులు పాల్గోన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

## బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎన్‌డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గం వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరినారు. యాదగిరిగుట్ట పట్టణం లోని గొంగిడి నిలయంలో ఆదివారం ఆలేరు నియోజకవర్గం వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో ఎన్‌డి సి సి బి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరినారు. వీరికి చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. చేరిన వారు మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు అభివృద్ధికి ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరినామని అన్నారు. చేరినవారు మోటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామం నుండి 50 మంది ఓర్సు కొమురయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మూటకొండూరు మండలం మాటూరు పెద్ద బావి నుండి 100 మంది బొమ్మలరామారం మండల కేంద్రం నుండి 100 మంది మూడో కొండూరు మండల కేంద్రం నుండి హమాలీ సంఘం సిఐటియు యూనియన్ నాయకులు 50 మంది, మోటకొండూరు మండల కేంద్రం నుండి కాంగ్రెస్ నాయకులు 50 మంది, బొమ్మలరామారం మండల కేంద్రం నుండి కాంగ్రెస్ నాయకులు 50 మంది, కొంపల్లి పరశురాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ జన నాయకులు, బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామం నుండి 100 మంది రాజపేట మండలం కుర్రారం గ్రామం నుండి 50 మంది, రాగుల కవిత కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, నంద శ్రీలత, రాగుల మేఘమాల చిందం లావణ్య, రాజపేట మండలం చల్లూరు కురుమ సంఘం అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులతో పాటు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరినారు. మీసా సత్యం కురుమ సంఘం అధ్యక్షులు, చ ల్లూరు మీస బాలయ్య గౌరవ అధ్యక్షుడు, దొడ్డి రాములు కోశాధికారి, దొడ్డి సత్యం కార్యవర్గ సభ్యులు శెట్టి మల్లయ్య, బింగి కొండల్, చెట్టుకూరి భానుప్రసాద్ తదితరులు చేరినారు.

### నిరంతరం ప్రజా సమస్యలపై

# పోరాటం చేసే కమ్యూనిస్టులను గెలిపించండి

## సిపిఎం కేంద్ర కమిటీ నాయకులు మాజీ ఎంపీ పి.మధు







చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాజకీయాలను అన్ని రకాల కలుషితం చేసిన భీఆర్ ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఎం కేంద్ర కమిటీ నాయకులు మాజీ ఎంపీ పి.మధు అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మునుగోడు సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, పెనుపల్లి మధు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములతో కలిసి రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే కమ్యూనిస్టులను చట్టసభలకు పంపాలని కోరారు. నిత్యం ప్రజల పక్షం నిలిచి ప్రజా పోరాటాలు నిర్వహించే చట్టసభల్లో కార్మిక, కర్షక, రైతాంగ, బడుగు బలహీన వర్గాల పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం గొంతెత్తుతారన్నారు. చట్టసభలు అర్థవంతంగా చర్చించలేక పోతున్నాయని, చర్చలు లేకుండానే అనేక బిల్లులు చట్టసభలలో అసమగ్రంగా చట్టాలవుతున్నాయని విమర్శించారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చి కలుషితం చేసిన ఆ పార్టీలకు బుద్ధి చెప్పవలసిన సమయం వచ్చిందన్నారు. పేద ప్రజల పక్షాన గల మెత్తె గొంతు, మునుగోడు నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మునుగోడు ప్రజలు ఓటు వేసి చట్టసభకు పంపాలని కోరారు. అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ డబ్బు ప్రలోభాలకు గురికాకుండా అందరి కోసం పనిచేసే నాయకులను గెలిపించాలని కోరారు. అందరివాడిగా మీ వాడిగా మీకోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. తనను గెలిపించి అసెంబ్లీకి పంపితే మునుగోడు నియోజకవర్గ గౌరవాన్ని కాపాడుతానని రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని గుర్తించేలా చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆనగంటి వెంకటేష్, సిపిఎం జిల్లా నాయకులు బండ శ్రీశైలం, ఎండి పాషా, బూరుగు కృష్ణారెడ్డి, చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ కమిటీల కార్యదర్శి గంగాదేవి సైదులు, బండారు నరసింహ, నాయకులు దండ అరుణ్ కుమార్, చీర్క సంజీవరెడ్డి, తడక మోహన్, గోశిక స్వామి, కరుణాకర్, పల్లె మధు కృష్ణ, రాగిరు కృష్ణ, బోదాసు వెంకటేష్, బత్తుల దాసు, కొండే శ్రీశైలం, ఆకుల ధర్మయ్య, బొజ్జ బాలయ్య, ఎర్ర ఉషయ్య, ఈదయ్య, ఆదిమూలం నందీశ్వర్, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సామాన్య ప్రజలకు మరియు రైతులకు పెద్ద పీఠ వేసిన సందర్భంగా ఆదివారము పోచంపల్లి బిజెపి నాయకులు భారీ ర్యాలీగా వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు బరోసాగా రైతులు పండించిన వరి పంటకు గిట్టుబాటు ధరను క్వింటాల్‌కి 3100 రూపాయలు మద్దతు ధర ఇస్తున్నందుకు మరియు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు మరియు వరిపై బోనస్ లు, మహిళా రైతులకు కార్పొరేషన్ ఏర్పాటు, పంట బీమా పథకం మరియు ప్రైవేట్ పాఠశాలల పిజుల నియంత్రణ, యూపిఎస్సి తరహాలో టీఎస్పిఎస్సీ పరీక్షల నిర్వహణ, అర్హులైన పేదలకు వారికి రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు మరియు సంవత్సరానికి నాలుగు గ్యాస్ సిలిండర్లు వంటి ఎన్నో మంచి పథకాలతో రైతులకు, విద్య వైద్యానికి బిజెపి ఎన్నికల మేనిఫెస్టో లో పెద్ద పీఠ వేసినందుకు కృతజ్ఞతగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందనీ అన్నారు. సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర నాయకులు యేన్నం శివ, కిసాన్ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగా రెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు బల్వంత్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు చొక్క రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణా రెడ్డి, రాజేందర్ రెడ్డి, జిల్లా మండల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ళ శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## మాజీ ఎంపీటీసీ పెద్దల రజిత చక్రపాణి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీటీసీ పెద్దల రజిత చక్రపాణి అన్నారు. ఆదివారం భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని నాలుగవ వార్డు లో ఇందిరా నగర్ కాలనీ , రజక వాడ లో ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పైళ్ళ శేఖర్ రెడ్డి తోటి సాధ్యమైందని మరింత అభివృద్ధి జరగాలంటే వారిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ పెద్దల చక్రపాణి ,ఇంచార్జ్ ముసునూరి యాదగిరి, తాళ్ళపల్లి సతీష్, పెద్దల చంద్రశేఖర్, పోతగళ్ళ బాలరాజు, గుర్రు దానయ్య, పోతగళ్ళ దానయ్య, పెద్దల యాదయ్య,పెద్దల చిన్న యాదయ్య, ఎడ్ల లింగస్వామి, పెద్దల శంకర్,పోతగళ్ళ లింగస్వామి, కరగళ్ళ బాలరాజు, ఓరుగంటి శ్రీను, సంకు రవి,నల్ల లింగస్వామి కరగళ్ళ పరమేష్,కుక్క వినోద్, పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత


నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల పరిధి లోని చెన్న కేశవాపురం లో మెదడు సంభందిత వ్యాధి తో భాధ పడుతున్న పంది మానస భర్త నరేష్ కు కాగిత రామ చంద్రాపురం పిఏసిఎస్ ఛైర్మన్ గోసుల రాజేష్ వైద్య ఖర్చులనిమిత్తం5000 రూ.లు ఆర్థిక సహాయం అందజేసారు. ఆ కుటుంబానికి ఆపదలో అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పప్పుల ఉపేందర్, అనంతుల నాగరాజు,విజయ్ బాబు కుటుంబరావు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆత్మకూరు ఎం, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన గట్టు చంద్రయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. వారి కుటుంబాన్ని స్థానిక బిఆర్ఎస్ నేతలు పరామర్శించి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో 10000 పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసు చందర్, స్థానిక ఎంపీటీసీ యాస క విత ఇంద్రారెడ్డి, భిక్షపతి, శేఖర్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులుగా నోముల తరుణ్ నియామకం



భువనగిరి, మేజర్‌న్యూస్ ః తనపై నమ్మకం ఉంచి తనకు ఇంత పెద్ద పదవిని ఇచ్చినందుకు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బాల్మూర్ వెంకట్‌కు ప్రత్యేక ధన్యవాదంలు తెల్పిరు.ఈ సందర్బంగా మాటలాడుతు కాంగ్రేస్ పార్టీ బలోపేతా నికి తన వంతు కృషిగా అందరిని కల్పు కుని ముందుకు సాగుతానని తెల్పారు. మరి ముఖ్యమంగా రానున్న ఎన్నికలలో భువనగిరి కాంగ్రేస్ ఎమ్మేల్యే అభ్యర్ధి కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని గెలిపించుటకు కృషి చేస్తానని తెల్పారు. తన ఎన్నికకు సహకరించిన టిపిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరి ప్రీతం, అడం సృజన్,పవన్‌కు ధన్యవాదంలు తెల్పారు.

# మందుల సామేల్ గెలుపుకు ప్రతి ఒక్కరికి కృషి చేయాలి

## సర్పంచ్ గుర్రం సత్యనారాయణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఉద్యమకారుడు, గుణశీలుడు అయినా మందుల సామేల్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎర్రపహాడ్ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ అన్నారు. ఆదివారం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామిల్ గెలుపుకు కొరకు ఇంటింటి ప్రచారం చేయుచు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్య, నాయకులు జలగం యోగానందం, లింగాల వెంకన్న, సత్తయ్య, పసుల వెంకన్న, పసుల సుధాకర్, నారగాని యాకస్వామి, చిర్ర శ్రీనాథ్, పసుల రవి యాదవ్, పసుల అశోక్ యాదవ్, లింగాల పద్మరాములు గౌడ్, గౌతమ్, మహేష్, మధు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి గెలుపుతోనే నల్గొండ అభివృద్ధి సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

ఆరు గ్యారెంటీ కరపత్రాలను అందజేస్తూ ఈ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సంర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో నల్లగొండలో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఎంజి యూనివర్సిటీ, రోడ్లు, ట్రాన్స్ ఫార్మర్లు ఇలా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, నల్లగొండ నియోజకవర్గంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అన్ని వర్గాలకు ప్రజల సంక్షేమ దృష్టిలో పెట్టుకుని రూపొందించిందని అన్నారు. 6 గ్యారంటీ స్కీం పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజల మనిషని, నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసమే కృషి చేస్తాడని తెలిపారు. ఈ ఎన్నికల్లో కోమటిరెడ్డిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి శ్రీనివాస్, బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఎగ్గడి సుజాత, కేసాని కవిత, మాలతి, కోతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైష్ణో ఫౌండేషన్ సభ్యులు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామానికి చెందిన వైష్ణోదేవి ఫౌండేషన్ చైర్మన్ పన్నాల రవీందర్ రెడ్డి సౌమ్యశ్రీ వివాహ మహోత్సవానికి ఫౌండేషన్ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# దివ్యాంగులందరూ కారు గుర్తుకు ఓటేసి జగదీష్ రెడ్డిని గెలిపించాలి

## - దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు నహీం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : దివ్యాంగుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందని, కావున అందరూ కారు గుర్తుకు ఓటు వేసి జగదీశ్ రెడ్డి ని గెలిపించాలని జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు నహీం అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సంక్షేమ పథకాలను దేశంలోనే ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. వివిధ రకాల పింఛన్లు పెంచడంతో పాటు ప్రత్యేకంగా దివ్యాంగుల పింఛన్లు అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగువేల నుంచి 6 వేలకు పెంచుతారని దివ్యాంగులను అన్ని విధాల ఆదుకోవడంలో జగదీష్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించారని దివ్యాంగులందరూ జగదీష్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల నాయకులు మల్లారెడ్డి, మండల దివ్యాంగుల అధ్యక్షులు సోమయ్య, రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు తూముల ఇంద్రసేనారావు, ఎంపీటీసీ సభ్యులు ఊరుకొండ జానకమ్మరాధాకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, గ్రామ పార్టీ అధ్యక్షులు ఒగ్గు గోపి, పిఎసిఎస్ డైరెక్టర్ రవి, షేక్ మస్తాన్, రహమాన్, సుభాన్, వినోద్, రామలింగయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ళ గెలుపు కోసం పైళ్ళ మన్విత రెడ్డి జోరుగా ప్రచారం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆదివారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జిబ్లాక్ పల్లి గ్రామంలో పైళ్ల శేఖర్ రెడ్డి కూతురు పైళ్ళ మన్విత రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధిని గూర్చి ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. మరోసారి ఆశీర్వదించి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రావుల శ్రీదేవి శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆర్ల లింగస్వామి, మాజీ సర్పంచ్ వెంకటేష్, గ్రామ అధ్యక్షుడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియంత పాలనకు స్వస్తి పలకాలి

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందని దానికి స్వస్తి పలకాలని మునుగోడు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మేటి చందాపురం, ఇందుర్తి, నామపు రం గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రశ్నించే వ్యక్తులను అణిచివేస్తు న్నారని రాజగోపాల్ రెడ్డి ఫైర్ అయ్యారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా లిక్కర్ షాప్ లను పెంచుకుంటూ వెళ్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. పేద ప్రజలకు ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లేపేసి దాని స్థానంలో గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి నేటికీ లబ్ధిదారులకు ఇవ్వలేదని పేర్కొన్నారు. దళిత బంధు పేరుతో దళితులను దగా చేశారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టి న ఇందిరమ్మ ఇండ్లలో ప్రజలు ఇంకా నివసిస్తున్నారని ఆయన ప్రజలకు వివరిం చారు. శివన్నగూడ ప్రాజెక్టుని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్న కేసీఆర్ మాటలు ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. మునుగోడును దత్తత తీసుకుంటాను అన్న మంత్రి కేటీఆర్ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు ఎక్కువ అయ్యాయని గ్రామాలలో ప్రభుత్వ భూములను కనిపించకుండా మాయం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పాలనలో పేదల బ్రతుకులు ఇంకా మారలేదని నేటికీ ఇల్లు లేని నిరుపేదలకు గృహ లక్ష్మీ పథకంలో ఎంతమందికి స్థానం కల్పించాలని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో రాబోయేది కాం గ్రెస్ ప్రభుత్వమేనని ఇందిరమ్మ ఇండ్లను మళ్లీ పునరావృతం చేస్తానని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, కాంగ్రెస్ నాయకులు రాందాస్ శ్రీనివాస్, జమ్ముల వెంకటేష్, ముద్దం నరసింహా గౌడ్ తదితరులు హాజరయ్యారు.

# మన్నా చర్చ్‌లో ఆశీర్వాదం తీసుకున్న కుంభం కీర్తి రెడ్డి




భువనగిరి మేజర్‌న్యూస్ః తన తండ్రి భువనగిరి నియోజక వర్గ కాంగ్రేస్ అభ్యర్ధి కుం భం అనిల్ కుమార్‌రెడ్డి ఈసారి జరగనున్న ఎన్నికల్లో భువనగిరి నుండి కాంగ్రేస్ అభ్యర్ది గెలవాలని భువనగిరి పట్టణంలోని మన్నా చర్చ్‌లో రెవరెండ్.జాన్సన్ పాస్టర్ చేతుల మీదగా ప్రభువై యేసు నామమున అంత మంచి జరగాలని ఆశీర్వాదంలను తీసుకున్నారు.ఈ ప్రార్దనలలో కౌన్సిలర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పోతంశెట్టి మంజుల తదితరులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్‌కు జై కొట్టిన రాష్ట్ర మాల సంఘాల జేఏసి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మాలల సమస్యలను పరిష్కరించే సత్తా బిఆర్ఎస్‌కే ఉందని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసి ఛైర్మన్ చెరుకు రాంచందర్ అన్నారు. వి.టి.కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ మాట్లాడుతూ 20 ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి కోమటిరెడ్డి నల్గొండకు ఏం అభివృద్ధి చేశారో చెప్పకుండా స్కీములంటూ ప్రజలను

## అభివృద్ధి అంటేనే కంచర్ల... కంచర్ల అంటేనే అభివృద్ధి

మభ్యపెడుతున్నారని అన్నారు. నల్గొండ అభివృద్ధి అంటేనే కంచర్ల భూపాల్ రెడ్డిని అంచలా నల్గొండను అభివృద్ధి చేశారని, ఇది ఎవరో చెప్పడం కాదూ నల్గొండను చూస్తేనే తెలుస్తుందని అన్నారు. అందుకే రెండో దఫా కంచర్ల భూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా 50 వేల మెజారిటీతో గెలుస్తారని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం సిఎం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, దళిత బంధు ద్వారా దళితులను వ్యాపార వేత్తలుగా మార్చేందుకు కేసిఆర్ చొరవ అద్వితీయమైనదని ఆయన కొనియాడారు. 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహంతో పాటు సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం హర్షనీయమన్నారు. ఆడపడుచుల పెళ్ళిళ్ళ కొరకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ఛైర్మన్ తాళ్ళపల్లి రవి, కన్వీనర్ నల్లాల కనకరాజు, వినోద్ కుమార్, నరసింహ, మేక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి : పైళ్ల



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడు తూ నేడు వలిగొండ మండల కేంద్రానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం విచ్చేస్తున్న సందర్భం గా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్ షోను విజయవంతం చేయాలని వారు కోరారు అంతేకాకుండా భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా చేస్తానని అన్నారు. ఈసారి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు చెప్పే మోసపూరిత మాటలు ప్రజలు నమ్మవద్దని కర్ణాటకలో 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామని చెప్పే నాయకులు ఒకసారి కర్ణాటకకు వెళ్లి ఆత్మ పరిశీలన చేసుకోవాలని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, సింగిల్ విండో ఛైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు మొగుళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, ఎంపిటిసి పలుసం రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు మామిళ్ళ రత్నయ్య, ఐటిపాముల రవీంద్ర, సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి, యూత్ జిల్లా అధ్యక్షుడు గూడూరు శేఖర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు పల్సం రాజు గౌడ్, ఐటిపాముల సత్యనారాయణ, ఎమ్మె లింగస్వామి, పోలేపాక బిక్షపతి, యూత్ అధ్యక్షుడు మోతే సాంబ, మల్లేష్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాద గిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆదివా రం సెలవు రోజు కావడం తో భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో విచ్చే శారు. దీంతో ఉచిత దర్శనా నికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.లడ్డు ప్రసాదం కౌంటర్లు,నిత్య కళ్యాణం,కొండక్రింద కల్యాణ కట్ట,పుష్కరిణి,వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 51,36,591.

# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : నకిరేకల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపిస్తే, తాను నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు.అదీవారం మండలంలోని సిరిపురం,నీర్మెంల, శోభనాద్రి పురం, లక్ష్మీపురం,కోత్తగుడం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం భాగంగా వేముల వీరేశం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఇచ్చి 6 హామీలను తప్పకుండా అమలు చేస్తామని ఆయన అన్నారు. సిరిపురం గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వా ద్వారా చెరువులో నీరు నింపుతానని, రోడ్లు పనులు పూర్తి చేస్తానని, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, మధర్ డైరీ డైరెక్టర్లు, గంగల కృష్ణారెడ్డి,మందడి ప్రభాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు లోడం గి శ్రవన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహా, కాంగ్రెస్ మహి ళ సంఘం మండల అధ్యక్షురాలు, గాదె శోభారాణి,నాయకులు జినుకల ప్రభకర్, గంగుల వేంకట్ రాజీ రెడ్డి,పూస బాలకిషన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి,పున్న రమేష్, జెల్లా వెంకటేశం, గుత్తా నర్సింహ్మారెడ్డి,సిరిగి రెడ్డి నర్సి రెడ్డి, ఎండి జమీర్ధోన్, రాపోలు నర్సింహా, అప్పం రామేశ్వరం,సుక్క శ్రవన్ కుమార్, పున్న అమరేందర్, పున్న రమేష్, గోయాల్, పున్న వెంకటేశం, జగదీశ్వర్ పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలకు అండగా ఉంటా

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని పద్మావతిరెడ్డి



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : ఆర్ఎంపీలకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని పద్మావతిరెడ్డి అన్నారు. పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఆర్ఎంపీలు మద్దతు ఇవ్వాలని కోరారు. నాయకులు తురక ఉపేందర్, ఆలేటి రాంబాబు, భుజంగరావు, వెంకన్న గౌడ్, ఎస్పీ వెంకటప్పయ్య, సురభి కాంతారావు, శ్రీశైలం, భాస్కర్ పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ 106వ జయంతి వేడుకలు



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు ఆద్వర్యంలో ఇందిరా గాంధీ 106వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి మాటలాడుతు ఇందిరా గాంధీ చేసిన సేవలను మరువలేము అని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సెన్షన్లు, ఇలా ఎన్నో కరాలుగా పేదలను ఆదుకున్న గొప్ప వనిత అని కొనియాడినారు. ప్రపంచంలోనే ఉక్కు మనిషి పేరోందిన గోప్ప రాజకీయ నాయకురాలు అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే రేపు జరుగు ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ ఎమ్మేల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో పడిగెల ప్రదీప్, శ్యామ్ గౌడ్, కమ్మ ఉదయ్, మసూద్, శివ, పూర్ణచందర్ తదితరులు పాల్గోన్నారు.

***తుంగతుర్తి :*** మండల కేంద్రంలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాన



మంత్రి ఉక్కు మహిళ భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గరీబ్ కు హటావో దేశ్‌కు బచావో అని దేశ ప్రజలకు ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద బోయిన అజయ్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరబోయిన గంగరాజు, అక్కినపల్లి నరేష్, ఉప్పుల రాంబాబు, ఎండి అబ్దుల్, వీరబోయిన శ్రీశైలం, తడకమల్ల పరుశురాం, వీరబోయిన లింగమలు, సందు వినోద్, ఎస్కే హసేన్, రామారావు, రంగన్న నారాయణదాసు వెంకన్న, ఉప్పుల లింగయ్య, అక్కినపల్లి రాములు, సిద్ధిక్, సవనయ్య, సుమన్ యాదవ్, మామిడి నరేష్, వంశీ, వెంకన్న, కరీం, మడిపెద్ది నవీన్, ఫయాజ్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

***నూతనకల్ :*** భారత నాయకత్వ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఉక్కు మహిళ



ఇందిరా గాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ గరీబ్ హటావో నినాదంతో పేద ప్రజల పక్షాన నిలబడిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, ఉపసర్పంచ్ మంజుల ముత్యాలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, ఇమ్మారెడ్డి రాజ బహుదూర్ రెడ్డి, జటంగి గణేష్ యాదవ్, నకిరేకంటి మధు, కోటయ్య, యాకస్వామి, సౌనయ్య, మేడిపల్లి అశోక్, యువజన అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మహేష్, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

***ఆత్మకూరు ఎం :*** మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎంపీపీ తండ మంగమ్మ, శ్రీశైలం గౌడ్,



జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భారిగా బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రేస్‌లోకి చేరికలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : కాంగ్రేస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తేనే యువకులకు న్యాయం జరుగుతుందని మండల పరిదిలోని వడపర్తి గ్రామము నుండి 20 మంది యువకులు కాంగ్రేస్ ఎమ్మేల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరినారు. వీరందరిని కుంభం కాంగ్రేస్ కండువాలతో పార్టిలోకి సాధరణంగా అహ్వానించారు. ఈ సందర్బంగా మాటలాడుతు ఇటివల కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో యువకులకు తగిన విధంగా న్యాయం చేస్తామని చెప్పడం జరిగినదని తెల్పారు. ఇచ్చిన హమీలను కేవలం కాంగ్రేస్ పార్టీ మాత్రమే అమలు చేస్తుందని తెల్పారు. ఈ చేరికలు భువనగిరి మండల కాంగ్రేస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో చేరినారు. ఈ కార్యక్రమములో చీమలకొండూరు సర్పంచ్ జిలుగు సతీష్ పవన్, ఉడత ధనకోటి, గ్రామ శాఖ అధ్యక్షులు జిన్న సత్తయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి పాండాల శరత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షానూర్ తదితరులు పాల్గోన్నారు.

# హస్తం గుర్తుకు ఓటు వేసి దామన్నను గెలిపించాలి

**– నారాయణ ప్రవీణ్ రెడ్డి**



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : హస్తం గుర్తుకు ఓటు వేసి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని గెలిపించాలని నారాయణగూడెం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు నారాయణ ప్రవీణ్ రెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గెలుపు కొరకు ఇంటింటా ప్రచారంతోపాటు, కాంగ్రెస్ పార్టీ ప్రెవేశా పెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన అన్నారు .యువతను ఉద్యోగాలు ఇవ్వకుండా, రైతులకు రుణమాఫీ ఇవ్వకుండా మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మే రోజులు పోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మండలి జ్యోతి పిచ్చయ్య, ఉపాధ్యక్షుడు నారాయణ విజయ్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు సుంకరబోయిన సతీష్, కోశాధికారి ఆకారపు సైదులు, నకేరెకంటి యోగి, నాగయ్య, బ్రాహ్మచారి, సాగర్ రెడ్డి, సందీప్, నాగరాజు, సైదులు, లింగారెడ్డి, పవన్, నరేష్, రాములు, సంతోష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికై సిపిఎంను గెలిపించండి

## సిపిఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహ్మా



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భువనగిరి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే సిపిఎం పార్టీ గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మామిళ్లగూడెం, పెద్దరావులపల్లి, ఇంద్రియాల, శివారెడ్డిగూడెం, రేవనపల్లి, జూలూరు, పెద్దగూడెం గ్రామాలలో సిపిఎం మండల పార్టీ ఆద్వర్యంలో సిపిఎం అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ సిపియం ఎమ్మెల్యే అభ్యర్థి నర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక గొప్పలు చెబుతూ సంక్షేమ పథకాలు ప్రకటించి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే కనీసం భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం పట్టించుకోలేదని విమర్శించారు. భువనగిరి నియోజకవర్గం విద్య, వైద్యం, అభివృద్ధి, ఉపాధి పరంగా అన్ని రంగాల్లో వెనకపాటు గురైందని ఆవేదన వెలిబుచ్చారు. సిపిఎం పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే నియోజకవర్గం లోని విద్యా వైద్యం ఉపాధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని అన్నారు. గెలిచిన వెంటనే ప్రభుత్వ డిగ్రీ కాలేజీ తో పాటు టెక్నికల్ విద్య కోసం కృషి చేస్తానని అన్నారు. మూసి కాలుష్యంతో అల్లాడుతున్న పోచంపల్లి ప్రాంతాన్ని కాలుష్య నివారణ కోసం కూడా కృషి చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ గతంలో దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలన చేసిందని వారి పాలనలో కుంభకోణాలు, రైతుల ఆత్మహత్యలు, ప్రజల బాధలు చూసామని వారికి ఓటేస్తే మరోమారు అవే పరిస్థితిలో వస్తాయని ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలను ఓడించి సిపియం పార్టీ అభ్యర్థి అయిన నాకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నర్సింహ్మా కోరారు. ఇంకా కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రరెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, పట్టణ కార్యదర్శి కోడె బాల్ నరసింహ, మండల, పట్టణ కమిటీ సభ్యులు బిక్షపతి, జంగయ్య, జగన్, లక్ష్మయ్య, వీరారెడ్డి, జనార్దన్ రెడ్డి, వలి, ముత్యాలు, శివ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



వలిగొండ, మేజర్‌న్యూస్ : పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆరోపించారు ఆదివారం మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ పసల అన్నమేరి శౌరి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే తీరు భరించలేక బీఆర్ఎస్ పార్టీకి ముకుమ్మడిగా ఐదుగురు వార్డు సభ్యులు రాజీనామా చేశారు చేసిన వారిలో బుడిగే కళమ్మ కిష్టయ్య. గన్నెబోయిన కవిత నరసింహ పరకాల కవిత వెంకటేశం. వేముల లక్ష్మి వెంకట నరసింహ. గుర్రాల రాములు వైఎస్ఆర్ సిపి మండల అధ్యక్షుడు బూడిద జహాంగీర్. అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య మాజీ సర్పంచ్ మల్లం శీను మాజీ ఉప సర్పంచ్ ఉక్కుర్తి స్వామి మల్లం వెంకటేశం బైరు సైదులు ఎడవెల్లి మల్లేశం తదితరులు ఉన్నారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపొందాలని
# ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పాదయాత్ర



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందాలని ఆదివారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో 40 మందితో పోచంపల్లి నుండి పడమటి సోమవారం లింగ బసవేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం కాంగ్రెస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, భారత వాసుదేవ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్, మండల అధ్యక్షుడు నారి మహేష్, పాక రమేష్, మచ్చ శేఖర్, నవీన్, శేఖర్, కొండమడుగు శ్రీకాంత్, పోతగల తరుణ్, కొండమడుగు బాలకృష్ణ, రవి, బాల శంకర్, రాజు, రావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ పార్లమెంట్ సమన్వయకర్తగా ఎమ్.ఏ.సిరాజ్
## టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : టీపీసీసీ నల్గొండ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా కొండమల్లేపల్లి మండలానికి చెందిన ఎమ్.ఏ.సిరాజ్ ఖాన్ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. తను నియామకానికి సహకరించిన పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి ఎం ఏ సిరాజ్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వైపు అనుకూల పవనాలు వీస్తున్నాయని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలుచుకొని రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఎంఏ.సిరాజ్ ఖాన్ ఆశాభా వం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమకుమార్ రెడ్డి, మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 15, 16 వార్డుల్లో ఎమ్మెల్యే మల్లయ్య కోడలు నవత ప్రచారం

కోదాడ, మేజర్‌న్యూస్ : 15, 16 వార్డుల్లో ఎమ్మెల్యే మల్లయ్య కోడలు నవత ప్రచారం చేశారు. కౌన్సిలర్లు షఫీ, కల్లూరి పద్మజ, నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఫిరోజ్, రఫీ, అన్వర్, యాకూబ్, కుమారస్వామి, జాని, జన్ను, సోహెల్, రాణి, సైదమ్మ, ఫహీం, హసీనా, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# మందుల సామేలు గెలుపొందాలని ఊట్కురులో ప్రత్యేక పూజలు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటి చేస్తున్న మందుల సామేలు భారీ మెజార్టీతో విజయం సాధించాలని కోరుకుంటు ఊట్కురి గ్రామంలోని శివాంజనేయ స్వామి దేవాలయంలో పార్టీ నాయకులు , కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ అన్నెబొయిన సుధరాకర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ 20వేల మెజార్టీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు బాగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను, మ్యానిఫెస్టోలోని వివిధ వర్గాలకు చెందిన పథకాలు ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కుర్ర లింగయ్య, ఉప సర్పంచ్ కప్పల శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీలం శంకర్, రంగు బిక్షం, రంగు లింగయ్య, వేముల గోపినాథ్, పగిడి రామలింగయ్య, వరికుప్పల వెంకన్న, రావుల సత్తయ్య, రామసాని రాములు,బోడ్డు సోమయ్య, వేముల సోమయ్య, నిదురా వీరయ్య, వేముల సాయి, బొమ్మగాని అంజయ్య , కప్పల సైదులు, రంగు సైదులు, దేశబోయిన నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



చండూరు, మేజర్‌న్యూస్ః మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ రాష్ర్ర నాయకులు గంజి వెంకటేశం జిల్లా బిఆర్ఎస్ నాయకులు నల్లగంటి రమేష్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వైఖరికి నిరసనగా కోమటిరెడ్డ రాజగోపాల్ రెడ్డి అభిమానంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. రాజగోపాల్ రెడ్డి గెలుపు లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వెల్లడి. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోడి బాబు, పున్న ధర్మేందర్, భూతరాజు వేణు, కారింగు చిరంజీవి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామాల్లో బీసీవై పార్టీ ప్రచారం
## ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ మాలిక్

కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ మాలిక్ ప్రచారం చేశారు. నారాయణపురం, భీక్యాతండ, సీతారామాపురం, జానకినగర్ తండ గ్రామాల్లో ప్రచారం చేశారు. చెరుకు రైతు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



# సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం : కుంభం





వలిగొండ, మేజర్‌న్యూస్ : సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అరూరు అప్పారెడ్డిపల్లి, జంగారెడ్డిపల్లి, నర్సాయిగూడెం, నెమలి కాల్వ తుర్కపల్లి ముద్దాపురం వేములకొండ గ్రామాలలో కుంభం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం వచ్చి 9 సంవత్సరాలు గడిచినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కలలుగన్న బంగారు తెలంగాణని అప్పుల తెలంగాణ మార్చినా ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా హామీలు ఇచ్చిన సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి ప్రజలకు అందలేదని డబుల్ బెడ్ రూమ్ గాని దళిత బందు గాని బీసీ బందు మైనార్టీ రిజర్వేషన్ కానీ రైతు రుణమాఫీ ఇలాంటి ఎన్నో ఉచిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టారని ఆయన ధ్వజమెత్తారు. ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. మీ స్థానికుడిని ఒక్కసారి ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గంని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బ్యాలెట్ పత్రంలో మొదటి నెంబర్ చెయ్యి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి 9 సంవత్సరాల పదవి కాలంలో ఉండి అసెంబ్లీలో ఏనాడు నియోజకవర్గ అభివృద్ధి గురించి కానీ నియోజకవర్గం గూర్చి గాని ఏనాడు మాట్లాడలేదని ఇలాంటి అసమర్ధ ఎమ్మెల్యేను మరోసారి గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి కుంటు పడుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ, ఎంపీటీసీ పసల జ్యోతి, తుమ్మల యుగంధర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పల్సం సతీష్ గౌడ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఎలిమినేటి సురేష్, మైనార్టీ నాయకులు ఎంఏ రావుఫ్, పాలకూర్ల వెంకటేశం గరిసె రవి బత్తిని సహదేవ్ బత్తిని సైదులు, బోడ సుదర్శన్, పోలేపాక యాదయ్య, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట ఏసిపి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో హెల్త్ చెకప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాదగరిగుట్ట ఏసిపి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో హెల్త్ చెకప్ నిర్వహించడం జరిగింది. స్థానికంగా ఉన్న శ్రీ యాదగిరి హాస్పిటల్ సౌజన్యంతో డాక్టర్ స్రవంతి పర్యవేక్షణలో పోలీస్ సిబ్బందికి బీపి,షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసిపి శివరామరెడ్డి సిఐ రమేష్ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిక





నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఆదివారం 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీలో నుండి దుబ్బ క్రిస్టఫర్, దుబ్బ పావుల్, దుబ్బ శరత్, బొజ్జ జయరాజ్, మేడి నరసింహ, క్రిస్టఫర్, పిచ్చమ్మ, ధనమ్మ, ఎలిశమ్మ, వజ్రమ్మ తదితరులు దాదాపు 100 కుటుంబాలు పైగా ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరడం జరిగింది. దీనితో దాదాపు 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయింది. మంచి చేసాడు మళ్లీ వస్తాడు కారు గుర్తుకు ఓటేద్దాం భూపాల్ అన్నను గెలిపిద్దాం.

## అభివృద్దే మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి విజయాన్ని అందిస్తుంది

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాడూరి పరమేష్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి 12వ వార్డులో భీఆర్ ఎస్ నాయకులు తాడూరి పరమేష్ ఆధ్వర్యంలో మునుగోడు భీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆదివారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తాడూరి పరమేష్ మాట్లాడుతూ అభివృద్దే మునుగోడులో కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి విజయాన్ని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## క్రైస్తవులకు అండా కాంగ్రేస్ పార్టీ

### - మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : మొదటి నుండి క్రైస్తవులు కాంగ్రేస్ పార్టీకి అండగా ఉంటుంన్నారని భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. కులమతాలకు అతీతంగా క్రైస్తవులు జీవిస్తు ఉంటారని, ప్రభు యేసు క్రీస్తు చూపిన మార్గంలో నడుస్తారని తెల్పారు.మైనార్టీల రిజర్వేషన్లు కేవలం కాంగ్రేస్ పార్టీ తోనే సాధ్యం అని తెల్పారు.ఎన్నో సంవత్సరాలుగా స్మశాన వాటిక లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని,వాటిని కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరించడం జరుగుతుందని తెల్పారు.అందరం కలసి కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ ఇచ్చే హమీలను చూసి మోసపోవద్దు అని తెల్పారు.భువనగిరి నియోజక వర్గ కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని,భువనగిరి పట్టణంలో క్రైస్తవులకు క్రైస్తవ భవనంను నిర్మిస్తామని తెల్పారు.ఈ కార్యక్రమములో బట్టు ప్రేమ్ కుమార్,నిశాంగి కళ్యాణ్,గోగు సాయి యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# నల్లగొండలో నాకు నేనే పోటీ

**- బీఆర్ఎస్-బీజేపీ మధ్య చీకటి ఒప్పందం**

**- కెసిఆర్ గతంలో రెండు సార్లు వచ్చి ప్రజలకు రంగుల కల చూపించాడు**

**- నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని 22, 23 వార్డులలో సీఎం కేసీఆర్ అన్న కూతురు కల్వకుంట్ల రమ్యారావుతో కలిసి విస్తృత ప్రచారం వార్డులోని పలు కాలనీలలో మహిళలు హరతిచ్చి కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ గతంలో నల్లగొండకు వచ్చి దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని చెప్పి ఇక్కడి ప్రజలకు రంగుల కల చూపించాడు. ఒక్క రోడ్డు వేసి ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి చేయలేదు. ఏమి అభివృద్ధి చేశారని సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మూడోసారి గెలిపించాలని ప్రశ్నించారు ? బీఆర్ఎస్-బిజెపిల మధ్య చీకటి ఒప్పందం ఢిల్లీ లిక్కర్ కేసులో ఇరుక్కున్న సీఎం కూతురు కల్వకుంట్ల కవితను రక్షించడానికి మోడీతో రాజీ. కల్వకుంట్ల కవితపై ఎలాంటి కేసులు లేకుండా చీకటి ఒప్పందం. బిజెపి, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటే. తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ కుటుంబం మాత్రమే బంగారం అయింది. ప్రజలు మరింత పేదరికంలోకి నెట్టబడ్డారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అన్ని మతాలను, అన్ని మతాల ప్రజలను గౌరవిస్తుంది. ఉత్తరప్రదేశ్‌లో సీఎం యోగి మాదిరిగా టిఆర్ఎస్, బిజెపి పార్టీలు మత విద్వేషాలు సృష్టిస్తున్నాయి. రాజకీయ లబ్ధి కోసం మతాలు, వర్గాల మధ్య ఘర్షణ సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీనే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తాం. రేషన్ షాపులో మళ్ళీ తొమ్మిది రకాల సరుకులను పంపిణీ చేస్తాం. సీఎం కేసీఆర్ తన అన్న కూతురునే ఓరవ లేదు. ఆమెను అనేక ఇబ్బందులకు గురిచేసి పార్టీ నుంచి బయటకు వెళ్లగొట్టాడు. సొంత అన్న కూతురు రమ్యారావుని ఓర్వలేని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు గురించి ఏమి ఆలోచిస్తాడని ప్రశ్నించారు. నేను ఏ స్థాయిలో ఉన్న నాకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండ నియోజక వర్గాన్ని మర్చిపోను. నల్లగొండను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా ప్రధాన ధ్యేయం. అస్తవ్యస్తంగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీని పూర్తి చేస్తా. ఈ ఎన్నికల్లో ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

## చలమల్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం బిజెపి శ్రేణులు విస్తృత ప్రచారం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆదివారం మండల కేంద్రంలోని 159 పోలింగ్ బూతులో మునుగోడు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం బిజెపి శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. బిజెపి పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి వివరించినారు. ఈ నెల 30 న బీజేపీ గుర్తు పువ్వు కి ఓటు వేసి మునుగోడు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపితోనే అభివృద్ధిని వారు తెలిపారు. మునుగోడు గడ్డ మీద కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్యే అవకాసం ఇచ్చారన్నారు. ఇది ఒక్కసారి బిజెపి పార్టీకి అవకాశం ఇచ్చి మునుగోడు బిజెపి చలమల కృష్ణారెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాధగోని నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పందుల నరసింహ, దుబ్బ జే, నేరటి మలేష్ యాదవ్, పోలే వెంకటేశ్వర్లు, ఏర్పుల నగేష్, యునెస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ ఆరు గ్యారంటీ పథకాలు గడప గడపకు ప్రచారం

నడిగూడేం, మేజర్‌న్యూస్ : కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే ఆరు గ్యారెంటీల పైశనివారం నడిగూడేంలో వార్డు 1,వార్డు 2 లో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ బాణాల కవితా నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్,ఎంపిటీసీ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుండు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, గ్రామ శాఖ అధ్యక్షులు బోళ్ళ నర్సి రెడ్డి, కాంగ్రేస్ నాయకుల పందిరి వెంకట్ రెడ్డి, కాసాని వెంకన్న, పల్లపు శ్రీనివాస్, రామిరెడ్డి, విజయరామరావు, రాజు, లింగయ్య, నాగరాజు, రాము, తిరుమలేష్, పుల్లయ్య, విజయ్, శ్రీకాంత్, దినేష్, చిన వెంకన్న, శివ కృష్ణ, వీరాచారి, తెలుగుదేశం నాయకులు పల్లపు నాగేశ్వరావు, బూరుగడ్డ థామస్ తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా కార్తీక వనభోజన మహోత్సవం





నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : కమ్మ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనమహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నాడు నేరేడుచర్త ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన వనభోజనం కార్యక్రమం సందడిసందడిగా జరిగింది. నేరేడుచర్త గరిడేపల్లి, పారకీడు మండలాలోని కమ్మ కులస్తులు వందలాదిగా తరలివచ్చారు. ప్రముఖ న్యావాది సుంకరకాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు రావులపల్లి ప్రసాద్, చలసాని శ్రీనివాసరావు రాజీవ్, చావ వీరభద్రరావు, డాక్టర్ బెనర్జీ, జ్యోతి బాబు, వాణజ శ్రీరామ్ మూర్తి, చెరుకుమల్లి కిషోర్, రవి చెరుకూరి, అల్లు శేఖర్ పోలవరపు చిట్టిబాబు, మోహన్, వల్లచెట్ల లచ్చయ్య, మాధవరావు, శ్రీను, నారాయణ, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరిక



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలోని భీఆర్ఎస్ వార్డు సభ్యులు సామ అనిత భూపాల్ రెడ్డి, నాయకులు పిన్నింటి రంగారెడ్డి, చౌటుప్పల్ పురపాలక పరిధిలోని లక్కారం గ్రామం నుండి వివిధ పార్టీల నుండి మునుగోడు బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో భాజపాలో చేరారు. వారందరినీ చలమల్ల కృష్ణారెడ్డి పార్టీ కండువుల కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, మునుగోడు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అందుకే నియోజకవర్గంలో భారీగా బిజెపిలో చేరుతున్నార న్నారు. ఒక్కసారి మునుగోడు ప్రజలు బిజెపి అభ్యర్థిగా నాకు అవకాశం ఇస్తే, కేంద్ర ప్రభుత్వ సహకారంతో మునుగోడును రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు.

# మునుగోడులో రాజగోపాల్ రెడ్డి విజయం ఖాయం

## కాంగ్రెస్ యువజన నాయకులు పెద్దగోని రమేష్ గౌడ్





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కోమటి రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పెద్దగోని రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన, సర్వీస్ రోడ్డులో ఉన్న చిరు వ్యాపారస్తులను మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, హస్తం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో భీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు వీడ్కోలు పలుకనున్నారని, ఆదాని, అంబానీలకు కొమ్ముకాసే బిజెపిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హవా నడుస్తుందని, మునుగోడుతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



కోదాడ, మేజర్‌న్యూస్ : పట్టణంలోని 15, 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, బషీ రుద్దీన్, 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ఎజాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు.

# అభివృద్ధి పథకాలే గెలుపుకు నాంది

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అదో గతే

## ఎమ్మెల్యే రమావత్ రవింద్రకుమార్





డిండి, మేజర్‌న్యూస్ ; తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలందరికి చేరాయని అవే పథకాలు గెలుపుకు నాంది అని, దేవర కొండ బిఆర్‌యస్ అభ్యర్థి ఎమ్మెల్యే రవింద్ర కుమార్ అన్నారు. ఆదివారం రాబోయె అసెంబ్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం డిండి మండల పరదిలోని కామేపల్లి గ్రామం నుండి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎర్రాం, జాలుపండ, గోనబోయిన పల్లి, చేర్కుపల్లి తదితర గ్రామాల్లో పార్టి నాయకులు చ కార్యకర్తలతో కలిసి ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు, రాష్ట్ర ముఖ్య మంత్రిగా చేంద్ర శేఖర్‌రావు చేపట్టిన సంక్షేమ పథకాలు రైతుబంద్, రైతు బీమా, త్రాగు, సాగు నీటి పథకాలు, కళ్యాన లక్ష్మి, శాద్ ముభారక్, వ్యవసాయ రుణ మాపి, అనేక విద్యాసంస్తల ఎర్పాటు, గురుకుల పాఠశాల వ్యవస్తీకరణ, అనేకం ఎర్పాటు చేయడం జర్గిందని అన్నారు. ఎమి తేలియని కాంగ్రేస్ పార్టి నేడు ఎదో కల్లబోల్లి కథలు చేపితే వింటే మన జీవితాలు నాషనమౌవుతాయని ఆలోచించి ఓటు వేయాలనికోరారు. ఎమ్‌పిపి మాదవరం సునిత జనార్దన్ రావు కోరిన విదంగా కామేపల్లి గ్రామంలో పల్లే దావఖాన, గ్రాందాలయం, రైతు వెదిక, అవసరాలను తీర్చే విదంగా అంశాల వారిగా తీర్చుటకు కృషి చేస్తానని తెలిపారు. దలితబంద్ విషయంలో ఎవరు ఆందోళన పడవద్దని అందరికి ఇచ్చే విదంగా చర్యలు చేపడుతామని అన్నారు. వీటన్నింటికి పరిస్కారం రావాలంటే ప్రజలు ఆలోచించి తమ ఓటును కారుగుర్తుకు వేసి అత్యదిక మేజార్టితో బిఆర్‌యస్‌ను, దేవరకొండలో రవింద్రకు మార్‌ను గెలిపించాలని కోరారు. ఆయా గ్రామల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు ఆర్.వి.రావు, జడ్పిటిసి దేవెందర్ రావు. సిసిబ్యాంక్ చేర్మేన్లు టి.నాగార్జున్ రెడ్డి, శ్రీనివాస రావు, యూత్ మండల పార్టి అధ్యక్షులు మల్‌రెడ్డి విష్ణువర్దన్ రెడ్డి, రాఘవాచారి, బగవంత రావు, పెద్దయ్య, కిషన్ నాయక్, బిల్యానాయక్, రమేష్ నాయక్, మేకల కాశన్న, కలీమ్, జయవర్దన్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ప్రాశాంత్ రావు, కాలం జాన్ రెడ్డి, విష్ణు పాల్గోన్నారు.

# గుట్ట మున్సిపల్ చైర్మన్ పార్టీ మారనుందా ?




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లాయాదగిరిగుట్టలో గుట్ట పురపాలక సంఘం ఛైర్ పర్సన్ ఎరుకల సుధా హెమేందర్ గౌడ్. ప్రస్తుతం నేను బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయాలన్న ఆలోచనను రేపటికి వాయిదా వేసు కుంటున్నాను అని చెప్పారు. మమ్ముల్ని గత కొద్ది రోజులుగా యాదాద్రి మున్సిపల్ చైర్మన్ పదవి విషయంలో అలాగే నిధులు మంజూరు విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రాజీనామా చేయాలని భావించినా పార్టీ అధిష్టానం, మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్, సూదగాని హరిశంకర్ గౌడ్ స్థానిక పట్టణ అధ్యక్షుడు పేలిమెల్లి శ్రీధర్ గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకుల సూచనల మేరకు విరమించుకుంటున్నానని చెప్పారు. చైర్మన్ సుధా హెమెందర్ గౌడ్ దంపతులు. స్థానిక బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పేలిమెల్లి శ్రీధర్ గౌడ్, బిఆర్ఎస్ యూత్ జిల్లా కార్యదర్శి ముఖ్యర్ల సతీష్, ముఖ్యర్ల శ్రీశైలంలు చైర్మన్ సుధా హెమెందర్ గౌడ్ ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. అనంతరం ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మీడియా వారితో మాట్లాడుతూ ఈ ఒక్కరోజు మా రాజీనామా రేపటికి వాయిదా వేస్తున్నాము అలాగే ఆదివారం సాయంత్రం లేదా సోమవారం ఉదయం బిఆర్ఎస్ అధిష్ఠానం నాయకులతో సంప్రదింపుల తరువాత మాకు సంతృప్తి అనిపిస్తే రాజీనామా చేయము. న్యాయం జరగకపోతే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# మునుగోడు గడ్డ మీద కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు

## మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు గడ్డ మీద కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు అని మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెలమకన్నె ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనే అంతకుముందు వెలమకన్నె సర్పంచ్ ప్రస్తుత బిఆర్ఎస్ సర్పంచ్ చలమల్ల వెంకటరెడ్డి మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చలమల వెంకట్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణ ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలతో పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది అన్నారు. నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మునుగోడు ప్రజలకు సేవ చేస్తా అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మన తలరాతలు మారుతాయి అనుకున్నాము కానీ తెలంగాణలో సీఎం కేసీఆర్ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారు అన్నారు. తెలంగాణ ప్రజలు రెండుసార్లు కేసీఆర్‌కు పట్టం కట్టిన ఏమీ ఉరగబెట్టలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ బడులో మౌలిక సదుపాయాలు లేవు ప్రభుత్వ దవాఖానాలో మౌలిక సదుపాయాలు లేవు అన్నారు. నా రాజీనామా దెబ్బకు వెల్మమకన్నె గ్రామంలో 110 కొత్త ఆసరా పింఛన్లు మంజూరయ్యాయి అని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో లేనప్పుడే నా పదవి త్యాగం తోటి మునుగోడు నియోజకవర్గానికి నిధులు రప్పించానని గుర్తుకు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇంకా బాగా అభివృద్ధి చేసుకుంటాం అన్నారు. పేదలకు మైనార్టీలకు బడుగు బలహీన వర్గాలకు సాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే వ్యక్తిని గెలిపించండి అని ఓటర్లను అభ్యర్థించారు. ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీ పథకాలు పేద ప్రజల కోసమె తెచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, కాంగ్రెస్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.